సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శనివారం, ఏప్రిల్ 20, 2024

డిజిటల్






తెలంగాణ ప్రభ, (గంభీరావుపేట) : ప్రభుత్వ దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంధించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్, ముచ్చర్లలోని ఆరోగ్య సబ్ సెంటర్లను కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సముద్ర లింగాపూర్ వైద్య కేంద్రాం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక దంత వైద్య శిమిరము మరియు రోగులకు అందిస్తున్న సేవలు, ఓపీ రిజిస్టర్, మందుల నిల్వలు పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, టీకాల పంపిణీ, ఆయా సెంటర్ల పరిధిలో షుగర్, బీపీ, ఎనీమియా, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, గర్భిణులకు పరీక్షలు, కాన్పుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ డీఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్ రావు, ఎంఎల్ హెచ్ పీలు శివాని, వనజ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి


## రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత
కలిగి నిజాన్ని నిర్భయంగా
రాయగలిగి, మంచికోసం పని చేయ
గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క
రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం
ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి
అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల
పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు
స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల
వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..
ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్,
దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్,
పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి,
సిద్దిపేట నియోజకవర్గాలకు
ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342


## ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ పరిశీలన

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం పైన ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ను అర్థ గణాంక శాఖ డిప్యూటీ డైరెక్టర్ మోహన్ రెడ్డి, డీవైఎస్ఓలు శ్యాంసుందర్, గణేష్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఏఓ భాస్కర్ శుక్రవారం పరిశీలించారు. యంత్రం పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వర్షపాతం వివరాలు ఎలా నమోదు అవుతున్నాయో సందర్శించారు. ఈ సందర్భంగా అర్థ గణాంక శాఖ డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడారు. జిల్లాలో మొత్తం 21 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు ఉన్నాయని వెల్లడించారు. ఎప్పటికప్పుడు వాతావరణం వివరాలను ఆన్లైన్ లో నమోదు చేస్తామని వివరించారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బోనాల గ్రామంలో వరి పంట కోత ప్రయోగం నిర్వహించగా,. అర్థ గణాంక శాఖ డిప్యూటీ డైరెక్టర్ మోహన్ రెడ్డి, డీవైఎస్ఓలు శ్యాంసుందర్, గణేష్, సీపీఓ శ్రీనివాసాచారి పరిశీలించారు. వరి పంట కోతలు దిగుబడిపై జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్‌ను వారు అడిగి తెలుసుకున్నారు.





## ఓటుహక్కుపై అవగాహన సదస్సు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా "I VOTE FOR SURE" అనే తీమ్ శుక్రవారం ఉదయం 12 గంటలకు కోరుట్ల పట్టణంలోని రష్మీదర్ తేజ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్ర వీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్ పాల్గొన్నారు.



## దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** మండలంలోని యూసుఫ్‌నగర్‌లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే గంగమ్మ దేవాలయానికి భూ మి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై ముగ్గు పోశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లా డుతూ దేవాదాయ శాఖ నుంచి గుడి నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిల్ల సురేష్ గౌడ్ ఆలయ నిర్మాణానికి రూ.10016 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,నాయకులు తుకారం, లింబాద్రి, శ్రీను, రాజం, ప్రసాద్, సురేష్, సామల కోటేష్, రమేష్, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## మంచినీటి ట్యాంకుల పరిశీలన

**తెలంగాణ ప్రభ (వర్ని) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్ని మండలంలో సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో గల మిషన్ భగీరథ మంచినీటి ట్యాం కులు నుంచినీటి సరఫరా నిర్వహణపై, వివిధ వాటర్ ట్యాంకులను ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ సాత్విక, పంచాయతీ కార్యదర్శి సాయిలు, వార్డులను పరిశీలించి మంచినీటి వివరాలు గురించి ఆరా తీశారు.

# ఎన్నికల వ్యయంపై అభ్యంతరాలుంటే ఫిర్యాదులు చేయాలి

- సలహాల కోసం పరిశీలకులను సంప్రదించండి..
- కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ ఫిర్యాదులు సూచనలు, సలహాల కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిశీలకులను సంప్రదించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.

ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విన్ కుమార్ పాండ్య మొబైల్ నంబర్ 9032659531కు ఎన్నికల వ్యయం సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు పరిశీలకులు జిల్లాలోనే ఉండి ఎన్నికల వ్యయానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తారని తెలిపారు.




ఏదైనా ఫిర్యాదులు ఉంటే ఆయన దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విన్ కుమార్ పాండ్యా శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై జిల్లా కలెక్టర్ తో చర్చించారు.



# మల్లారపు సేవలు మరువలేనివి

### టీఎస్‌యూటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** మూడు దశాబ్దాలగా ఉపాధ్యాయ వృత్తిలో ఎనలేని సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న పురుషోత్తం సేవలు మరువలేనివి. ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేరేలా కృషిచేసి అందరి మన్ననలు పొందారు. అనేక సామాజిక సేవా కార్క్యమాల్లోనూ పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల చాలా అభివృద్ధి చెందింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి మహేందర్‌రావు, ఉపాధ్యక్షులు ఎ రమేష్, కోశాధికారి పి రవీందర్, జిల్లా కార్యదర్శులు ఎ.శివకుమార్, ఎ.రవి పాల్గొన్నారు. 30 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులను వారి ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానాలు చేరేలా సలహాలు, సూచనలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగును నింపారు. విద్యారంగంలో వచ్చిన మార్పులకు ఆనుగుణంగా నిరంతర విద్యార్థిగా ఉంటూ బోధన లో నూతన ఒరవడిని సృష్టించారు.



## కాంగ్రెస్ సన్నాహక సమావేశం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు జెండాను ఎగురవేయడానికి బాన్స్ వాడ నియోజకవర్గ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకుల కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపి అభ్యర్థి సురేష్ షెట్కార్, గిరిజ షెట్కార్ హాజరయ్యారు. సురేష్ షెట్కార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకంలో ఐదు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కుటుంబంలో ఒక మహిళకు లక్ష రూపాయలు ఆర్థిక అందజేస్తామని అన్నారు. 16 కార్పొరేషన్లను అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్, ఎంపీటీసీ కొట్ట మనోహర్ సహకార సంఘం సునీల్ కుమార్ చౌదరి రాష్ట్ర నాయకులు ప్రతాప్ సింగ్ పుప్పాల శంకర్, మాజీ ఎంపీపీ పవన్, వైస్ ఎంపిపి శ్రీనివాస్ రావు ,విట్ఠల్ గౌడ్, ఎలమంచిల శ్రీనివాసరావు మునిపూరి రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ సలీం రాజేశ్వర్ పటేల్ ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ ఈనెల 22న కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈనెల 22న జరగబోయే జీవన్ రెడ్డి నామినేషన్ కు కోరుట్ల నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి కరంచంద్ కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# ఓటు హక్కు వినియోగం ఓటరు బాధ్యత

## స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఓటు హక్కు వినియోగం ప్రతీ ఓటరు యొక్క భాధ్యత అని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ఉమారాణి అన్నారు. (స్వీప్ SYSTAMTIC VOTER EDUCATION AND ELECTRORAL PARTICIPATION) ఆధ్వర్యంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు సిరిసిల్ల లోని జిల్లా సమాఖ్యలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సమాఖ్య సభ్యులు 'ఐ ఓటు ఫర్ ష్యూర్' ఓటు హక్కు నా బాధ్యత' అంటూ నినాదాలు చేసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టె శ్రీనివాస్, డీపీఎంలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య బాధ్యులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## మల్కాజిగిరి రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది

### బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) : మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ళ కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక పెట్టుబడులు, ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణంతో హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మార్చిందని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని పక్కకు పెట్టి బిఆర్ఎస్ నాయకులపై ఎదురుదాడికి దిగుతూ పబ్బం గడుపుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి, కాంగ్రెస్ నాయకులకు రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందన్నారు. రాజకీయాల పరమావధిగా ప్రజల సమస్యలను పక్కకు పెట్టి నీచ రాజకీయాలు చేసే బిజెపి, కాంగ్రెస్ పార్టీ లను పక్కకు పెట్టి మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీ కమిషన్‌తో టీపీసీప చర్చలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** వేతన సవరణ కమిషనర్ శివశంకర్ ఆహ్వానం మేరకు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బి.ఆర్.కె.భవన్ లో కలిసి వేతన సవరణలో ఆమోదించవలసిన అంశాలపై చర్చలు జరిపినట్లు ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. చర్చించిన అంశాలను పెన్షనర్ల సమాచారం కోసం ఆయన వివరించారు. ఫిట్మెంట్ 40 శాతం తగ్గకుండా ఇవ్వాలని,పెండింగులో ఉన్న 3 డి.ఏ.లను విడుదల చేయాలని, గ్రాట్యుటీ 16లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని,అడిషనల్ ఖ్వాంటము పెన్షన్ 65 ఏళ్ల వారికి 15 శాతం ఆదనముగా చెల్లించాలని,ఇట్టి పెన్షన్ 65 ఏళ్ళు నిండిన మొదటి తేదీనే చెల్లించాలని, అంత్యక్రియలకు రూ.50 వేలు మంజూరు చేయాలని,ఈ కుబేర్ పథకం రద్దు చేయాలని, వేములవాడ, భద్రాచలం, యాదాద్రి దేవాదాయ పెన్షనర్లకు, గ్రంథాలయ, వాటర్ వర్క్స్, మార్కెట్ కమిటీల, సహకార సంస్థలు, సింగరేణి కాలరీస్ పెన్షనర్లకు ప్రభుత్వ పెన్షనర్స్ మాదిరిగా నగదు రహిత ఆరోగ్య కార్డులను ఇవ్వాలని, ఒక శాతం కంట్రిబ్యూషన్ తో పరిమితి లేకుండా అన్ని కార్పోరేట్, ప్రభుత్వ నిమ్స్ తదితర ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, వైద్య అలెవెన్సులు రూ.2000 ప్రతి నెలా చెల్లింపునకు ,తదితర ప్రయోజన డిమాండ్స్ ఆమోదించాలని వేతన సవరణ కమిషనర్ కు వివరించినట్లు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య,ప్రధాన కార్యదర్శి నవనీత రావు, రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, కార్యదర్శి లింగయ్య, రాష్ట్ర, జిల్లా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంపునకు అపూర్వ స్పందన

### భారీగా తరలివచ్చిన జనం

**తెలంగాణ ప్రభ( కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపుకు అపూర్వస్పందన లభించింది.ఈ క్యాంప్ నందు సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని చావిడి వద్ద మెగా హెల్త్ క్యాంపును లైన్స్ గవర్నర్ పోలవరపు లక్ష్మీ బసవేశ్వర రావు, కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి నాయకులు వల్లేపల్లి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ ఎంపీటీసీ మనోహర్ సొసైటీ చైర్మన్ కూచి సిద్దు బీమా సాయి రెడ్డి గాండ్ల శ్రీనివాస్ కొల్లూరు కిషోర్ సిపిఐ నాయకులు విట్టల్ గౌడ్ ప్రారంభించారు.

అనంతరం మండల కేంద్రంలోని వివిధ వార్డుల నుంచి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ తో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు మధుమేహం పరీక్షలు బీపీ పరీక్షలు నిర్వహించారు. గుండె సంబంధమైన వ్యాధులు కీళ్ల నొప్పులు కాళ్ల నొప్పులు ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఉచిత మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం పట్ల నేతలు లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ అధ్యక్ష కార్యదర్శులకు సభ్యులకు అభినందించారు.

ప్రజలు ఆరోగ్య పరీక్షల కోసం పట్టణాలకు ఇతర దూర ప్రాంతాలకు వెళ్లకుండా సొంత ఊర్లోనే వైద్య పరీక్షలు ఏర్పాటు చేసి మందులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ దేశాయ్ జుబేర్ అహ్మద్ తెల్ల చిన్న అరవింద్ గర్దాస్ ఆనంద్ బాబు ఖాన్ అనంత విటల్ ,అరుణ్ గౌడ్, గంగా ప్రసాద్ గౌడ్ ,సాబీర్ జలాల్ శివచరణ్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు హనుమంతరావు పటేల్, కప్ప సంతోష్, పెద్ద కాపు శ్రీకాంత్, యోగేష్ బాన్సువాడ హనుమాన్లు వీరేశం వినోద్ పటేల్ అర్పిత్ వర్షిత్ కూచి సాయిబాబు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వైద్యుల బృందం వైద్య సిబ్బంది ఆరోగ్య సూపర్వైజర్ జ్యోతి ,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






## మైనార్టీ పాఠశాలలో లక్కీ డ్రా ద్వారా విద్యార్థులు ఎంపిక

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశాలకు లక్కీ డ్రా ద్వారా విద్యార్థులకు ఎంపిక చేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ బషీరుద్దీన్, ఉమ్మడి జిల్లాల విజిలెన్స్ ఆఫీసర్ షేక్ హైమద్ జియాద్ తెలిపారు. నాన్ మైనార్టీ కోటాలో భాగంగా లక్కీ డ్రా లో ఎస్సీ 5 సీట్లు, ఎస్టి 3 సీట్లు, బీసీ 10 సీట్లు రావడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులు వారి సంబం ధిత పత్రాలను ఏప్రిల్ 23న పాఠశాలలో అందజేయాలని తెలియజేశారు. ఈ లక్కీ డ్రా ద్వారా వి ద్యార్థులు ఎంపికైన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్, పి. శివకుమార్, షాపి, ఏ. శివకుమార్ ,సౌజన్య, సిబ్బంది, విద్యార్థు ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.